
వైవాహిక జీవితం కొంతకాలం గడిచాక ఫీలయ్యే వెలితి, శూన్యతను దగ్గరకు రానీయకుండా —వీరేంద్రనాథ్ గారు ప్రొఫెసర్ స్టాన్లీ పక్లీయుమాయామా రాచి దగ్గర్నించి సేకరించిన చిట్కాలు చాలా బావున్నాయి.

# రొమాన్స్‌లో నాన్సెన్స్‌కి ఓ రెస్పాన్స్...

## — ఎం.వి.ఎస్. సుశీలామూర్తి




ఇంతటి చిట్కాలు చెప్పగల ఆయన్నోసారి చూద్దామని స్టాన్లీ గారింటికి వెళ్ళాను. (ఇల్లెక్కడ? ఏ వాడ? ఏ వూరు? ఏ దేశం? ఇవేమీ అడక్కండి!) తీరా వెళ్తే ఆయన ఇంట్లోలేరు (వెలితిగా ఫీలై స్నేహితుల దగ్గరకు పోలేదుట. ఆఫీసుకేనట) సతీమణి (మిసెస్ స్టాన్లీ. ముద్దుగా ఆయన్ని అలా పిలుస్తుందిట ఆవిడ) సతీమణి కనబడ్డారు. పరిచయాలయ్యాక ఇంతటి చిట్కాలు ఆయనకి తెలియజెప్పిన భార్యామణిని అభినందించకుండా వుండలేకపోయాను.

"మీరొకా ఆదర్శపత్ని. మిమ్మల్ని స్టడీ చేసి. స్ఫూర్తి తెచ్చుకుని స్టాన్లీగారు యండమూరి గారికి చెప్తుంటారు అవునా...?" నా కంఠంలోని అనుమానం ఆవిడ ఇట్టే పసిగట్టేసింది. అంతేనండి! ఆవిడ దవడ కండరాలు బిగుసుకున్నాయి. క్రోధారుణిమ నేత్రాలతో నన్ను చూసి "ఏం లాభమమ్మా! ఒక చేత్తో చప్పట్లు కొట్టగలమా?" అన్నారు.

నాకే అనుమానంలేదు. "లేదండీ. కొట్టలేము" అన్నాను.

"ఇదీ అంతే. నేను ఆదర్శపత్నిగా వుంటే ఏం లాభం? ఆయన...ఆయన ఆదర్శపతి కాకపోతే ఇంట్లో శాంతేది? ఆనందమేది? తృప్తేది? ఏమంటావు?" అనడిగారు.

"నిజమేనండీ..." అన్నాన్నేను భయం భయంగా.

"ఎందుకా భయం? మీ ఆడవాళ్ళలా భయపడుతూ మనసులో మాట స్పష్టంగా చెప్పక పోవడం వల్లే ఇన్ని అనర్థాలు. ఇదిగో. వీరేంద్రనాథ్ కొన్ని తెల్లకాయితాలు వదిలి వెళ్ళారు. అందుకో. అందు ఆడవాళ్ళతరపున నే కొన్ని చిట్కాలు చెబుతాను. రాసుకో...." అంటూ మొదలుపెట్టారు.

"అన్నట్టు వీరేంద్రనాథ్ ఇంగ్లీష్ నవలలు. అందునా ఇర్వింగ్ వాలేస్. సిడ్నీ షెల్డన్‌ల నవలలు తెగ చదువుతాడనుకొంటా. అక్కడి పాఠకులు అంతంతలేసి 50×ని జీర్ణించుకోగా లేంది మనవాళ్ళకేం వచ్చింది మాయరోగంఅని అతనికి తెలుగు పాఠకుల మీద చాలా కోపం వున్నట్టుంది. అందుకే మా ఆయన చెప్పిన ఆ చిట్కాకి మొదటి స్థానం ఇచ్చారు. పాపం. అమాయకుడు కాకపోతే ఈ చిట్కా పాటించడానికి. అన్నేళ్ళు కామక్కుర్చుని వుంటారని ఎందుకనుకున్నాడో! "పాతగోల" అని ఎంతమంది ఆడంగులు మూతి విరిచారో! పోనీలే


"రెండవ చిట్కా ఏం రాశారమ్మా?"

"ఆదేనండి. మొగుడికి కాఫీ పెద్దమ్మాయితో పంపకండి. మీరే వెళ్ళి.." "ఓ.... గుర్తొచ్చిందిలే. అంతకంటే. ఆ మొగుడే వంటింటికి వచ్చి. భార్య అందించిన కాఫీ అక్కడే మెల్లిగా తాగి. "కాఫీ బావుందోయ్! ఏమిటోగాని. ఎక్స్‌ప్రెస్సో కాఫీ తాగినా ఈ తృప్తి రాదనుకో ...." అంటేనో? భార్య నమ్మేస్తుందని కాదు. అబద్ధాలు నమ్మకపోయినా వాటిలోంచి ఆనందం జుర్రుకునే శక్తి ఆడవాళ్ళకుంది. ఇదంతా జరగడానికి మూణ్ణిమిషాలు చాలు. పొద్దున పని ఒత్తిడి అంతా ఒక్కసారిగా మాయమై మీ ఆవిడ ముసిముసి నవ్వులు నవ్వుతూ పని చెయ్యగల్గుతుంది. బి పి. మీ ఆవిడ దగ్గరకు కూడా రాదు. అంచేత మీ కొచ్చే చాన్సెస్ కూడా తక్కువై పోతాయి అని రాయి" "రాశావా?"

తలూపాన్నేను.

"మూడవదేమిటి? హాం. ఆలస్యంగా వచ్చినందుకు ఆయన చెప్పేకట్టుకథలు నమ్మండి అని కదూ? రామ రామా! రాసుకో నా ఎదురు చిట్కా. ఆలస్యంగా వస్తే కట్టుకథలు చెప్పకండి. సూటిగా నిజం చెప్పేయండి. నిజంచెప్పే మొగుణ్ణి ఆడది చాలా

గౌరవిస్తుంది. ఆవిడకు కోపంతెప్పించే కారణం ఐనా సరే. నిజమే చెప్పండి. కాస్సేపు గొడవచేసినా, మనసులోమాత్రం "మా ఆయన నాకు నిజమేతప్ప కట్టుకథలు చెప్పరు" అని అనుకోక మానదు ఆ




అనుకోవడం మీ గృహ జీవిత ఆనందానికి భద్రమైన పునాది. ఇంకో విషయం. మీరు ఒక కట్టుకథ అల్లితే, మీ ఆవిడ వంద కథ లల్లడానికి పర్మిషన్ ఇచ్చిన వారవుతారు జాగ్రత్త!"


"ఇహ నాల్గవది వివాహ పూర్వపు గర్ల్ ఫ్రెండ్ గురించి వాగకండి. పైకి ఎంత కొట్లుకుంటున్నట్టు కనబడినా ప్రతి ఆడదానికీ ఇంకో ఆడదంటే జాలి, సాను భూతి వుంటాయి. "అంత ప్రేమించిన వారు పెళ్లెందుకు చేసుకోలేదు? కట్నం రాదనా? మోసం చేశారా?" అని మనసులో తప్పక అనుకొంటుంది మీ ఆవిడ. అంతేగాని, మీరో పెద్ద మగ మహారాజని, మన్మధుడనీ పొంగి

పోదు! మీలో ఆకర్షణ ... అందరికంటే మీ ... తెలుసు-అవునా, కాదా?

"ఐదవ చిక్కు- ఏమి... లేక మీ ఆవిడ తన ... గురించి చెప్పిందే అనుకోండి. ఇది మిమ్మల్ని వుడికించడానికి ... కాదు. అతనిలోని ఏదో ... మీలో లోపించి, దాన్ని ... తెలియజేస్తున్నమాట! వీలై...

సరిదిద్దుకోవడానికి ప్రయత్నించండి. లేక పోతే నష్టం మీకే. ఇహ భార్య పుట్టింటికి వెళ్ళినప్పుడు క్లబ్బుకే వెడతారో, పేకాటే ఆడతారో మీ ఇష్టం. ఆవిడకు వారానికి రెండు కవర్లు (ఇన్‌ల్యాండ్ లెటర్లు కాదు సుమా!) మాత్రం రాసి తీరాలి. పుట్టింట్లో అందరూ చూస్తుండగా ఆ కవర్లు అందుకుంటూ ఆవిడ మిమ్మల్ని వందరెట్లు ఎక్కువ ప్రేమించేస్తుంది!

"ఈ ప్రేమను పెంపొందించే ఆరవ చిట్కా. మీ భార్య ఏదైనా పనివుండి, మీ ఆఫీసుకు ఫోన్ చేస్తే, "అయిందా? సరే పెట్టెయ్యి! నేను చాలా బిజీగా వున్నాను" అనకండి. ఇంకొక్క నిమిషం ఫోన్ పట్టుకుని, "సరేగాని, నువ్వు ఎక్కణ్ణించి చేస్తున్నావు? జాగ్రత్తగా ఇంటికెళ్ళు" అని ప్రేమగా అనండి చేతనైతే. "తమాషా చూశావా, నేనిప్పుడు ఎందుకో నిన్నే తలుచుకున్నాను ..." అనేయండి. దగ్గర ఎవరూ లేకపోతే గబగబా "ఐ లవ్ యూ డియర్" అని చెప్పి పెట్టేయండి. మీ ఆవిడ జాగ్రత్తగా రోడ్ క్రాస్ చేసి వెడితే వెళ్ళి వుండొచ్చుగాక, మనసు మాత్రం గాలిలో తేలుతూ వెళ్ళుంటుంది నిజంగా!"



## వెండి ముక్కల పీట

### విజయకుమారి

"ఏడవ చిట్కా గురించి ఏం చెప్పమంటావు! తను ఎలా వుంటే ఆకర్షణీయంగా వుంటుందో ఎవరూ చెప్పకుండానే ఆడవాళ్ళకి తెలుస్తుంది. ప్రకృతి స్త్రీకంటే ముందే ఆ పాఠాలు చెప్పేసింది. కాని, ఒళ్ళంతా ఎలుగుబంటిలా రోమాలుంచుకొని, చారల చడ్డీ వేసుకుని మాత్రం తిరగొద్దని మగవాళ్ళని హెచ్చరించమ్మా. పెళ్ళి ఇంట్లో విడిది గదిలో అందరి ముందర ప్యాంట్ తీసి లుంగీ కట్టుకునేవాళ్ళను మాట్ చెయ్యాలనుంటుంది ఆడవాళ్ళకి అనిరాయి" "అయిందా? ఆఫీసుకి వెళ్ళేటప్పుడు లాండ్రీ నుంచి వచ్చిన చక్కని సఫారీ సూటు ధరించే మీరు ఇంటికి రాగానే మూలన పాత లుంగీలో కంగాళీగా వుంటారు. అవునా! మీ టైపిస్ట్ వూళ్ళోని సకల జనాభా నోచుకున్న దృశ్యానికి మీ ఆవిడ నోచుకోలేదా? అంటే! ఇంట్లో కూడా ఫుల్ సూట్‌లో వుండమని కాదు. డ్రింక్ పార్టీ ఖర్చు తగ్గించైనా సరే, సిల్కు లుంగీలు, తెల్లని టెరికాటన్ నైట్ సూట్ కుట్టించుకోండి. రిక్షావాడిలా వున్న మొగుడితో దెబ్బలాడినంత తేలికగా శుభ్రంగా స్నానం చేసి తెల్లని బట్టలు ధరించి తన వెనకాలే తిరిగే భర్తతో దెబ్బలాడలేరు ఆడవాళ్ళు!"

"మీ అమ్మ నాన్నగారు, తమ్ముళ్ళని మీ ఆవిడ ఆదరిస్తే "చెయ్యకేం చేస్తుందిలే" అని వూరుకోకండి. మీవాళ్ళకోసం మీరు డబ్బు ఖర్చుపెట్టడం గొప్పకాదు. వేరే ఇంట్లోంచి వచ్చిన మీ భార్య చాకిరీ చెయ్యడం గొప్ప. సందు దొరికినప్పుడు "నువ్వు గనక చేస్తున్నావు. అయామ్ ప్రౌడ్ ఆఫ్ యు" అని అనండి. మీ అత్తగారో, బావమరిదో వస్తే కొంచెం ఓర్పు వహించండి. ఆడవాళ్ళకు పరిశీలనాశక్తి చాలా ఎక్కువ. మీ ఓర్పును మీ ఆవిడ తప్పక గుర్తిస్తుంది


# ఆయుర్వేదం ద్వారా క్యాన్సరు చికిత్స



నా పేరు జయమ్మ వయస్సు 59 సం॥లు సంతానం 5 గురు. మొదట నాకు కడుపులో నొప్పి ప్రారంభమయి తెల్లబట్ట అవడం మొదలయ్యేను. డాక్టర్ల దగ్గర పరీక్ష చేయించగా నాకు గర్భకోశ క్యాన్సరు సోకినట్లు నిర్ధారించిరి. ఎన్ని విధములుగా ప్రయత్నించిన ఏమీ లాభం లేకపోగా, నా జీవితంపై ఆశ వదులుకొంటిని ఈ మధ్య క్యాన్సరు చికిత్స పొందిన ఒక వ్యక్తిద్వారా డా॥ బాబూరావు ఆయన ఆయుర్వేద చికిత్స గురించి తెలుసుకొని, చివరి ఆశగా ఆయనను సంప్రదించి ఆయన దగ్గర 12 వారములు చికిత్స పొందగా నాకు ఉన్న బాధలన్ని తగ్గినాయి.

ప్రస్తుతము నేను ఏ బాధ లేకుండ సంతోషంగా జీవితం గడుపుతున్నాను. ఈ భయంకరమైన రోగము నుండి డా॥ బాబూరావుగారు నన్ను రక్షించినందుకు నేను నా కుటుంబము డా॥ బాబూరావుగారికి ఈ పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

ఇట్లు

జయమ్మ

స్టూడెంట్ లేన్ : పోస్టు : కదిరి, మంగుళూరు (కర్నాటక రాష్ట్రం)

| డాక్టరు చిరునామా | ఫోను నెంబర్లు | సంప్రదించు రోజులు |
|---|---|---|
| హెడ్ ఆఫీస్ క్యాన్సరు ఇన్ఫర్మరి 1-1-271/3, చిక్కడపల్లి, హైదరాబాద్-20 | 64735 | ప్రతి గురువారం & శుక్రవారం |
| C/o హోటల్ సుధార, ఉస్మాన్‌రోడ్, టి. నగర్, మద్రాస్-600017 | 445164 | ప్రతి శనివారం |
| C/o హోటల్ బృందావన్-ఎం.జి. రోడ్, బెంగుళూరు-1 | 53271 | ప్రతి ఆదివారం |
| C/o హోటల్ నటరాజ్, పహార్ గంజ్, ఇంపీరియల్ సినిమా సమీపం న్యూఢిల్లీ-110055. | 522699, 522857, 522037 | ప్రతి సోమవారం & మంగళవారం |
| C/o హోటల్ మిడ్-టౌన్, అందేరి రైల్వేస్టేషన్ (వెస్టు) ఎదుట, బాంబే. | 628882 | ప్రతి బుధవారం |

(పైకి చస్తే ఒప్పుకోము. అది వేరే విషయం.) అత్త, బామ్మరిదీ ఇక్కడే వుండిపోతారేమోనని భయపడకండి. తప్పుని సరైతే తప్ప అలావుండమనదు మీ ఆవిడ. తమ ఇల్లు గుల్ల చేసుకోరు ఎవరూ"

"మనసుపడి ఓ చీరో, ఓ స్టీలు గిన్నో కొంటే. "డబ్బు దుబారా చేస్తావు. వేస్ట్ ఇది" అని ఎగరకండి. కొన్నది ఎలాగూ వెనక్కివ్వరు. "చీర బావుంది. నీ దగ్గర ఈ రంగు చీర లేదు కదూ?" అనండి.

తరువాత "నెక్స్ట్ టైమ్ నేనూ వస్తాలే. ఇద్దరం సెలెక్ట్ చేద్దాం" అనండి. ఇహ చస్తే ఒకత్తే వెళ్ళి కొనదు మీ ఆవిడ. చీరలు కొనడానికి కూడా వెళ్ళటం విసుగంటారా? సరే అవ్వా కావాలి, బువ్వా కావాలి అంటే ఎలాగ!

అప్పుడప్పుడు మీ ఆవిడ కోసం పూలు పట్టుకెళ్ళండి రోజూ వద్దు. మళ్ళీ అది రొటీన్ అయిపోతుంది జాగ్రత్త!

"అయామ్ సారీ" అని అంటే మీ మగతనానికి ఏమీ నామోషీ లేదు. ఏదైనా పొరపాటు జరిగితే. ఈ మూడు పదాలనుతప్పక వాడండి. మీ ఆవిడ కరిగినీరైపోతుంది.


"నేనేతప్పూ చెయ్యను" అని అనకండి. పిచ్చిమారాజులా ఏ తప్పూ చెయ్యనివాడు ఇంతవరకూ పుట్టలేదు. ఇహ పుట్టడు.

"పక్కింటి సుబ్బారావు భార్యను చూడు. నా ఫ్రెండ్ రామారావు భార్యను చూసి నేర్చుకో" లాంటివి ఎప్పుడూ అనకండి. అన్నారో, ఏ సలహా మిమ్మల్ని రక్షించ జాలదు.

"నూటికి తొంభైతొమ్మిది మంది ఆడవాళ్ళు వ్యాయామం చేద్దామనిఅనుకొంటారు. సౌందర్యానికి సంబంధించిన చిట్కాలను ఆసక్తిగా చదివి, అమలులో పెడదామని అనుకొంటారు. కాని మీకే బానలాంటి పొట్ట వున్నట్టయితే, బెల్టు కూడా ప్యాంటుని బంధించి వుంచలేని స్థితి వస్తే 'వ్యాయామం చెయ్యి' అని ఏ ముఖంతో చెబుతారు మీ ఆవిడకు? మీరు 'ట్రిమ్'గా వుంటే. "మా ఆయనకు అక్కలా వున్నానేమో" అని తనను తానే హెచ్చరించుకుని వ్యాయామం మొదలు పెడుతుంది మీ ఆవిడ."

"మీ అమ్మను మీ నాన్న 'ఒసే' అని పిలిచి వుండవచ్చు. రోజులు మారాయి. మీరు పేరుతోనే. వీలైతే పొట్టి చేసి మరీ పిలవండి. ఓ వస్తువులా చూడబడడం ఆడవాళ్ళను మహా ఇరిటేట్ చేస్తుంది."


నెలలో ఒక్క పూటైనా "నే వండుతా" అని ఆఫర్ చెయ్యండి. మీరు వండిన కూర బావున్నా. "మీ అమ్మ చేసినట్టు లేదు కదర్రా?" అని పిల్లల్నికూడా కలుపుకోండి.


హంసల ముగ్గు... 24నుంచి (10 సార్లు), 10 వరకు చుక్కలలో

—శ్రీదేవి, విజయవాడ

మహా కష్టపడినట్లు చెమట తుడుచుకొంటే ఇంకా మంచిది. రోజూ తను ఎంత శ్రమ పడుతున్నదీ మీరు గుర్తించినట్టు ఆవిడ 'ఇగో' తృప్తి చెందుతుంది.

"వీలైనప్పుడు వంటలో సాయం చెయ్యండి." "ఏం? ఎందుకు? మేము ఆఫీసులో పని చెయ్యమా?" అని బిగుసుకుపోకండి. ఆడవాళ్ళు పొద్దున్న ఆరు నుంచి తొమ్మిది గంటల వరకు వూపిరి బిగబట్టి చేసినంత పని మీరు 9 నుంచి సాయంత్రం దాకా చెయ్యరుగాక చెయ్యరు. మీరు వెళ్ళిపోయాక. బట్టలు వుతకడం, పప్పులు బాగు చేసుకోడం. మీషర్టులకు గుండీలు కుట్టడం. ఇస్త్రీ చెయ్యడం. పిల్లలొచ్చే వేళకు టిఫిన్లు చెయ్యడం అంటూ మీ ఆవిడకు పెద్ద తీరికేం వుండదు. 'అయితే. వంటకూడా మమ్మల్నే చెయ్యమన్నారా' అని గింజుకోకండి. మీరు చేస్తానన్నా 90 మంది




చెయ్యనివ్వరు. కాస్త వుల్లిపాయ ఒలవడం లాంటి చిన్న పనులు చేసినట్టు నటించండి. నేను 'బిజీ'గా వున్నానని ఆయన 'ఎంత జాలి' అని మీ ఆవిడ పొంగిపోతుంది. పొంగిన హృదయం నోటికి దురుసు మాటల్ని అందించదు. (నేనేమిటి, వుల్లిపాయ ఏమిటి అని పెదవి విరవకండి. మీ మగవాళ్ళకి అతి ప్రియమైన వాదన ఏమిటో తెలుసా? భారతచరిత్రలోని మహామహా వంటవాళ్ళంతా మగవాళ్ళేనని చెప్పుకోవటం. ఉల్లిపాయ ఒలవండి. మేము ఒప్పుకుంటాం.)

"మీ అందరికీ వడ్డించి, మీ భోజనాలయ్యాక మీ ఆవిడ కూర్చుంటుందా? బయటకు వెళ్ళిపోయి పళ్ళుకుట్టుకుంటూ నిలబడకండి.

మీ పేపరు కూడా కాస్సేపు అయ్యాక చదువుకురుగాని, ఓ పదినిమిషాలు. మీ ఆవిడ భోజనం అయ్యేదాకా. దగ్గర కూర్చోండి. ఇంతమందికి వండి, వార్చి, ఒక్కతే భోం చేస్తుంటే విపరీతమైన వుడుకుమోత్తనం వస్తుంది. భోజనం అయ్యాక "గమ్మున పని తెముల్చుకుని రా" అని, వెళ్ళిపోండి కావాలంటే. (మీరున్నా పనికి అడ్డే.)"

బరబరా రాసుకు పోతున్నానేను. చటుక్కున ఆపేసిందావిడ. "టైమెంతయిందమ్మాయ్?" అనడిగింది. "ఏడవుతోందండీ...." అన్నాను

"అః ఇంకా రాలేదేం ఈయన? రానీ. పనిచెప్తా!" అని ఆవిడ లోపలకు దూసుకుపోయింది. ఎందుకో మరి. మీ స్టాన్లీగార్ని చూడాలనివున్నా నేనెందుకు వచ్చేకానో.... సరే. చదువుకున్న వాళ్ళందరూ పెళ్ళయినవాళ్ళేకదూ?

*